# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఆదివారం 20 ఏప్రిల్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 268

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

### గాజాపై బాంబుదాడి70మంది పాలస్తీనియన్ల మృతి



2లో..

### చర్యలు అందరిపైనా..
## తనపైనేనా
### మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్

# అభివృద్ధిలో ప్రపంచంతో తెలంగాణ పోటీ



**ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి**

**మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు**

**జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సీఎం రేవంత్**

**తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటుతో ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి.**

హైదరాబాద్: అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ,

మిగతా 2లో



2లో..

## మరోమారు హైడ్రా దూకుడు

**ఏపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత**

**మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు**

## కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం

**నాన్న లేకున్నా..**

**అమ్మ కష్టపడి చదివిస్తోంది**

**అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా**

**భావోద్వేగానికి గురైన హరీష్ రావు**



2లో..

# బలం లేదు కాబట్టే అభ్యర్థిని పోటీలో పెట్టలేదు

**హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్‌కు భారాస దూరంగా ఉంటుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.**

హైదరాబాద్: హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్‌కు భారాస దూరంగా ఉంటుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ భారాస నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. బలం లేదు కాబట్టే అభ్యర్థిని పోటీలో పెట్టలేదని చెప్పారు. ఎన్నికకు హాజరు కావద్దని పార్టీ తరఫున విప్ కూడా జారీ చేస్తామని చెప్పారు. హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీకి కాంగ్రెస్, భారాస దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే."కాంగ్రెస్, తెదేపా, భాజపాను ఎదుర్కొని కేసీఆర్ పార్టీ పెట్టారు. కేసీఆర్ దీక్ష, పోరాటంతోనే తెలంగాణ వచ్చింది. ప్రజలు ఏ పాత్ర ఇచ్చినా భారాస సమర్థంగా పోషిస్తుంది. చేసినవి చెప్పుకోనందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. 17 నెలల్లో భారాస గ్రాఫ్ బాగా పెరిగింది. ప్రస్తుత ప్రభుత్వం హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ భూముల పేరుతో అరాచకాలు చేస్తోంది. రాష్ట్ర భాజపా ఎంపీలు కాంగ్రెస్‌ను ఒక్క మాట కూడా అనరు. 17 నెలల్లో తెలంగాణకు భాజపా ఒక్క పైసా పని చేయలేదు. హెచ్‌సీయూ భూములపై మోదీ ఎందుకు విచారణ జరిపించట్లేదు? తెలంగాణ కాంగ్రెస్, భాజపా ఒక్కటే. మతం పేరిట రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఆమోదించరు" అని కేటీఆర్ తెలిపారు.



# వక్ఫ్ ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

బర్కత్‌పుర: 'తెలంగాణ రాష్ట్రంలో 77 వేల ఎకరాల వక్ఫ్ బోర్డు భూములున్నాయి. వాటి ద్వారా రూ.వెయ్యి కోట్ల ఆదాయం వస్తోంది. ఆ సొమ్ముతో ఒక్క పేద ముస్లిం కుటుంబానికైనా న్యాయం చేశారా?' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ధైర్యముంటే.. రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులెన్ని? వాటిపై వస్తున్న ఆదాయంలో పేదలకు ఎంత ఖర్చు చేస్తున్నారు? ఆ భూముల్లో ఎన్ని అన్యాక్రాంతమయ్యాయనే విషయమై శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ బర్కత్‌పురలోని భాజపా నగర కార్యాలయంలో శనివారం రాత్రి.. ఆ పార్టీ జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లు, నేతలతో కలిసి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపించేందుకే ఓటింగ్‌కు దూరంగా ఉండాలని భారాస నిర్ణయించిందని ఆరోపించారు. విప్‌లకు భయపడి భాగ్యనగర కార్పొరేటర్లు ఓటింగ్‌కు దూరంగా ఉంటే.. మున్ముందు రాజకీయ భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటింగ్ ప్రక్రియను బహిష్కరించేది మావోయిస్టులేనని, వారి వారసులే కాంగ్రెస్, భారాస నేతలని మండిపడ్డారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా నగరంలోని దారుస్సలాంలో నిర్వహించిన మజ్లిస్ బహిరంగసభకు కర్త, కర్మ, క్రియ కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. సిద్ధాంతం , పార్టీ కోసం పనిచేసే భాజపా అభ్యర్థి ఎన్.గౌతంరావును ఎమ్మెల్సీగా గెలిపించేలా కార్పొరేటర్లు, కార్యకర్తలంతా.. ప్రతిపక్ష కార్పొరేటర్లపై ఒత్తిడి పెంచాలని సూచించారు. గౌతంరావు మాట్లాడుతూ.. భాగ్యనగరంలో మజ్లిస్ అరాచకాలకు బాధితులైన ప్రతి ఒక్కరూ భాజపా గెలుపును కోరుకుంటున్నారన్నారు.

**'తెలంగాణ రాష్ట్రంలో 77 వేల ఎకరాల వక్ఫ్ బోర్డు భూములున్నాయి. వాటి ద్వారా రూ.వెయ్యి కోట్ల ఆదాయం వస్తోంది.**



## 22న ఇంటర్ పరీక్షల ఫలితాలు.

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విడుదల చేయనున్నారు.**

**తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు వెల్లడి.**




**వేగుచుక్క న్యూస్,హైదరాబాద్:**

తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాలు ఈనెల 22న విడుదల కానున్నాయి. ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి ప్రకటించనున్నట్లు ఇంటర్ బోర్డు శనివారం ప్రకటించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫలితాలను విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలను tsbie.cgg.gov. in లేదా results.cgg.gov.in వెబ్ సైట్ లలో చూడవచ్చని పేర్కొన్నారు. మార్చి 5 నుంచి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వ హించారు.

ఫస్టియర్, సెకండియర్ కు మొత్తం 9,96,971 మంది విద్యార్థు లు హాజరయ్యారు. వారిలో 4.88 లక్షల మంది ఫస్టియర్ విద్యార్థులు ఉండగా, 5 లక్షలకుపైగా సెకండియర్ స్టూడెంట్స్ ఉన్నారు.

# మన రైతులకే సన్నాల బోనస్ దక్కాలి

హైదరాబాద్: సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న క్వింటాకు రూ.500 బోనస్ తెలంగాణ రైతులకే దక్కేలా చూడాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. బోనస్ లబ్ధి పొందేందుకు పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా సన్నవడ్లను ఇక్కడికి తరలించే అవకాశాలు ఉన్నాయన్నారు. వాటిని అడ్డుకునేందుకు సరిహద్దుల్లో చెక్‌పోస్టులు, సీసీ కెమెరాలతో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ సివిల్ సప్లైస్ భవన్ నుంచి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క ఆదిలాబాద్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... "రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రేషన్‌లో సన్నబియ్యం పంపిణీపై ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారంపై యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. సన్నబియ్యంలో 25% వరకు నూకలు ఉండవచ్చని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) నిబంధనలు చెబుతున్నాయి. ఇక ఫిలిప్పీన్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా మొదటి విడత 12,500 టన్నుల బియ్యం పంపించాం. రెండోవిడత పంపిణీకి రంగం సిద్ధమైంది" అని పేర్కొన్నారు. దేశంలోనే అరుదైన రికార్డు: "తెలంగాణలో ఖరీఫ్, రబీ సీజన్లు కలిపితే ఒక్క ఏడాదిలోనే 281 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. ఇది ఉమ్మడి ఏపీతోపాటు యావత్ భారతదేశంలోనే అరుదైన రికార్డుగా నమోదవుతుంది. ఖరీఫ్‌లో 66.7 లక్షల ఎకరాల్లో సాగైన వరి నుంచి 153.5 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. రబీలో 57 లక్షల ఎకరాల్లో సాగైన వరి నుంచి 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. అందులో 70.13 లక్షల టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లను, మౌలిక సదుపాయాల్ని పర్యవేక్షించాలి. వర్షాలు కురుస్తున్నందున కొనుగోళ్లను వేగవంతం చేయాలి. వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు ధాన్యం తడవకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. సేకరిస్తున్న వడ్లను మార్కెట్ కమిటీలు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు చెందిన గోదాములతోపాటు ప్రైవేటు గోదాముల్లోనూ నిలువ చేయాలి" అని ఉత్తమ్ ఆదేశించారు. 7,337 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం:

రాష్ట్రంలో 8,329 కొనుగోలు కేంద్రాలకు 7,337 అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట, నల్లగొండ జిల్లాల్లో పూర్తిస్థాయిలో ప్రారంభించామని, మిగిలిన జిల్లాలో వరికోతలను దృష్టిలో పెట్టుకుని ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ఆయా కేంద్రాలకు 8.51 లక్షల టన్నుల ధాన్యం రాగా 5.77 లక్షల టన్నులు కొనుగోలు చేశామని, అందులో సన్నరకాలు 3.79 లక్షల టన్నులు, దొడ్డురకాలు 1.98 లక్షల టన్నులు ఉన్నట్లు వెల్లడించారు. మొత్తంగా 17.5 కోట్ల గన్ని బ్యాగుల అవసరముండగా ప్రస్తుతం 9.23 కోట్ల బ్యాగులు అందుబాటులో ఉన్నాయన్నారు.




# ముస్లింల సమాధులకూ స్థలాలుండవ్

హైదరాబాద్:దేశవ్యాప్తంగా ముస్లింలకు రక్షణగా ఉన్న వక్ఫ్‌బోర్డును ఇస్లాం మతస్తులకు దక్కకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వక్ఫ్ సవరణ చట్టం చేసిందని... ఈ నల్ల చట్టాన్ని అడ్డుకుంటామని ముస్లిం మతపెద్దలు, వక్తలు అన్నారు. వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లోని దారుస్సలాంలోని మజ్లిస్ పార్టీ కార్యాలయంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు శనివారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో వారు మాట్లాడారు. పేద ముస్లింలకు ఉపయోగపడుతున్న వక్ఫ్‌బోర్డు ఆస్తులను కొల్లగొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నిందని ఆరోపించారు.సవరణ చట్టం అమలు కాకుండా అడ్డుకుంటామని, ఇందుకోసం ముస్లిం సోదరులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ముస్లింల సమాధులకూ స్థలాలుండబోవని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో సవరణ చట్టాన్ని అడ్డుకునేందుకు నిరసన ప్రదర్శనలు చేపడతామని ప్రకటించారు. వక్ఫ్ ఆస్తుల స్వాధీనానికి ఇది ఆర్‌ఎస్‌ఎస్ వేసిన పథకమని డీఎంకే నాయకుడు, రాజ్యసభ సభ్యుడమహ్మద్ అబ్దుల్లా అన్నారు. ఈ చట్టాన్ని అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అండగా ఉంటారన్నారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు మౌలానా ఖాలేద్ రఫియుల్లా రహిమాని, ప్రధాన కార్యదర్శి తఫిఉల్లా రహమాన్, మాజీ హోంమంత్రి మహమూద్ అలీ, మజ్లిస్ పార్టీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఏప్రిల్ 30 నుంచి తెలుగు రాష్ట్రాల్లో నిరసనలు.. వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రతినిధులు తెలుగు రాష్ట్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఏప్రిల్ 30 నుంచి జూన్ 1 వరకూ వివిధ రూపాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నామని వారు తెలిపారు. ఈ నెల 30న తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లా కేంద్రాల్లో రాత్రి 9గంటలకు పది నిముషాల పాటు కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేయనున్నామని ప్రకటించారు.



**వక్ఫ్‌బోర్డుల అధీనంలోని ఆస్తులను కొల్లగొట్టేందుకు కుట్ర వక్ఫ్ సవరణ చట్టాన్ని అడ్డుకుందాం: ముస్లిం మతపెద్దలు**

వేగుచుక్క



## చర్యలు అందరిపైనా..తనపైనేనా మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు– చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు– తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు– స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీ–÷–వట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ– అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ–సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

## కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు



గుంటూరు:కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాని కూడా అన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు హోంమంత్రి.. గుంటూరు, రాజధాని అమరావతి, హైకోర్టు, పొలిటికల్ పార్టీల ఆఫీసులు ఈ ప్రాంతంలో ఉన్నాయని.. పల్నాడులో ఫ్యాక్షన్ కొన్నిచోట్ల ఉంది.. నలభై గ్రామాల్లో ఫ్యాక్షన్ కనిపిస్తుందన్నారు.. ఇక, సైబర్ క్రైమ్ ప్రకాశం జిల్లాలో జీరో వెల్లడించారు. గుంటూరు జిల్లాలో అనేక కేసుల్లో రికవరీ బాగుందన్న ఆమె.. పోలీసుల భద్రత చూడాల్సిన అవసరం ఉంది. గుంటూరు జిల్లాలో పోలీసులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇక, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముప్పై పోక్సో కేసుల్లో శిక్షలు పడ్డాయని హోం మంత్రి అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 కోట్లు– ఖర్చు పెట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పబ్లిక్, ప్రైవేట్ ప్లేసులలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు.. మరోవైపు, బాపట్ల సముద్రతీరప్రాంతంలో డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రజల రక్షణే భద్రతగా పోలీసులు పనిచేస్తున్నారు. కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రమోషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి... వాటిపై దృష్టి పెడతామన్నారు.. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా అక్కడ స్వచ్చాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి చీపురు పట్టారు. పారిశుద్ధ్య సిబ్బందిని అభినందించారు.

## గాజాపై బాంబుదాడి

### 70మంది పాలస్తీనియన్ల మృతి



గాజా: ఇజ్రాయిల్ సైన్యం గాజాపై మరోసారి బాంబుదాడికి పాల్పడింది. శుక్రవారం ఇజ్రాయిల్ సైన్యం గాజాలోని ఓల్డ్ సిటీ తుఫాతో సహా పలు ప్రదేశాల్లో ఇళ్లపైనా, సహాయక శిబిరాలపైనా బాంబు దాడికి పాల్పడింది. ఈ దాడి వల్ల 70 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందినట్లు వైద్య వర్గాలు మీడియాకు వెల్లడించాయి. ఇజ్రాయిల్ పాల్పడుతున్న వరుస దాడులవల్ల పాలస్తీనా ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. తక్షణమే గాజా ప్రజలకు ఆహారం అవసరం అని.. తక్షణమే వారికి ఆహారాన్ని అందించాలని ఐక్యరాజ్యసమితి యొక్క ఆహార కార్యక్రమం అత్యవసర హెచ్చరికను జారీ చేసింది. కాగా, ఇజ్రాయిల్ బాంబు దాడుల వల్ల పాలస్తీనా ప్రజలు మానసికంగా ఎంతో కుంగిపోయారు. ఇజ్రాయిల్ దిగ్బంధనం వల్ల ప్రజలు వారి పిల్లలకు కనీసం ఆహారం కూడా పెట్టు–కోలేని దీనావస్థలో ఉన్నారని గాజాలోని మీడియా ప్రతిధి తెలిపారు.

## అవిశ్వాసం గెలిచినా..విశ్వాసం కోల్పోయారు

విశాఖపట్టణం: గ్రేటర్ విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి దక్కించుకున్నా ప్రజల మనసుల్లో మాత్రం కూటమి ఓడిందని మాజీమంత్రి వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ అన్నారు. మేయర్ పీఠాన్ని అడ్డం పెట్టుకుని అప్పనంగా భూములు దోచుకునే కార్యక్రమంలో కూటమి నేతలు ఉన్నారని విమర్శించారు. వైసీపీ మేయర్‌పై అవిశ్వాస పరీక్షలో ఓటమిపాలయ్యారు.. అయితే, మేయర్ మీద అవిశ్వాసం గెలిచారు.. కానీ, విశాఖ ప్రజల మనసుల్లో విశ్వాసం కోల్పోయారు అంటూ వ్యాఖ్యానించారు. విశాఖ మేయర్ ఎన్నికల్లో పరిణామాలపై ఆయన స్పందిస్తూ.. బలం లేకుండా అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశారని.. ధర్మం, న్యాయం గురించి మాట్లాడే హక్కు కూటమి నాయకులకు లేదని దుయ్యబట్టారు.. అయితే విప్ ఉల్లంఘించిన వారి పదవులు పోవడం ఖాయం అన్నారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళకు మా నాయకుడు జగన్.. మేయర్ పదవి ఇచ్చారు.. కానీ, ప్రత్యేక విమానాలు ఏర్పాటు– చేస్తామని ప్రలోభ పెట్టారని మండిపడ్డారు. ఇక, 99 పైసలకే విశాఖ భూములను ఇష్టానుసారంగా కట్టబడుతున్నారు.

ఇదే తరహాలో భూముల కట్టబెడతామని మంత్రి నారా లోకేష్ చెప్తున్నారు.. అసలు టీ–సీఎస్ విశాఖ రాకముందే భూములు అప్పనంగా కట్టబెడుతున్నారని విమర్శించారు.. విశాఖ మేయర్ పీఠం చేతిలో ఉంచుకొని విశాఖను దోచుకోవాలను చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాస పరీక్షపై స్పందించిన వైసీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు.. కూటమి చావు బతుకుల మీద మ్యాజిక్ ఫిగర్ చేరుకుంది.

చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు గెలిచారు. కుట్రలు, కుతంత్రాలకు తెర తీశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని మండిపడ్డారు.. విలువలు విశ్వాసనీయత లేని వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళను జగన్ కూర్చోబెట్టారు.. కూటమిని తట్టుకొని నిలబడ్డ వైసీపీ కార్పొరేటర్లకు చేతులెత్తి నమస్కరిస్తున్నాం అన్నారు.. జగన్ సీఎంగా ఉన్నా టీడీపీ గెలిచిన మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ల పదవులు లాక్కోలేదన్నారు కురసాల కన్నబాబు..



## అభివృద్ధిలో ప్రపంచంతో తెలంగాణ పోటీ



ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ–పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ–, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు–తో ప్రపంచంతోనే మనం పోటీ–పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం

**అహ్మదాబాద్:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతిక్థసైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్న ప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ...ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వ్యవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

## మరోమారు హైడ్రా దూకుడు

హైదరాబాద్: హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు.

ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్నూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు– సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం



**సిద్దిపేట:** ముక్కుపచ్చులారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు.

అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు– చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు– చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## బెంగాల్లో మమతాబెనర్జీ రాజకీయ కుయుక్తులు !



పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా.. అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు. ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవలం రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్లమెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచివేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ్ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోల్‌కతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునే÷–ందుకు ఆమె ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి యూపిలాంటి రాష్ట్రాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షీదాబాద్, మాల్డా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ముందునుంచీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ వచ్చారు. దీంతో అక్రమంగా వలసవచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తు న్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా వాటిని కఠినంగా అణచివేయడంలో మమత బెనర్జీ ప్రభుత్వ విఫలం అవుతూనే ఉంది. ఇదంతా బిజెపి ప్లాన్ అంటూ తోసిపుచ్చడం, విమర్శలతో ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీ–వల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగానే అల్లర్లను ప్రేరేపించారని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకు నేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాల నే రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడం లేదు సరికదా మరింత పేట్రేగిపోయారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షీదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం. ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంట ప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం.గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షీదాబాద్

భగ్గుమంది. ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. వక్ఫ్ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అయితే ఇక్కడ మమతా బెనర్జీ అల్లర్లను అదుపు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారనేది ప్రజలకు వివరణ ఇవ్వాలి. టిఎంసి ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం రాజకీయం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చేసే చర్యలను అడ్డుకోవాల్సిందే.

వేగుచుక్క

# రైతు మహోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్.

**- లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశం.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 19**



రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న రైతు మహోత్సవం ఏర్పాట్లను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా చేపడుతున్న ఈ రైతు మహోత్సవాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవంలో వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు హాజరై వారు పండించిన ఉత్పత్తులను ప్రదర్శిస్తారని, సహజసిద్ధమైన పద్ధతులలో పంటల సాగు, ఆధునిక యాంత్రీకరణ వినియోగం, అధునాతన వంగడాలు, పసుపు ఆధారిత ఉత్పత్తులు, పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు తదితర అంశాలకు సంబంధించి సుమారు 150 వరకు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సాగు రంగానికి ఉపకరించే నూతన ఆవిష్కరణలతో కూడిన అధునాతన పరికరాలు, మేలురకం విత్తనాలను ప్రదర్శిస్తారని అన్నారు. వ్యవసాయం, అనుబంధ విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, స్టార్టప్ కంపెనీలు, ఎఫ్పీఓలు, ఇతర ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన స్టాల్స్ ఉంటాయని వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులకు సాగు రంగంలో అవలంభించాల్సిన ఆధునిక విధానాలు, అధిక దిగుబడుల సాధనకు పాటించాల్సిన పద్ధతులు, పెట్టుబడులను ఎలా తగ్గించుకోవడం, అధిక లాభాలను అందించే పంటలను ఎలా ఎంపిక చేసుకోవాలి తదితర అంశాల గురించి అవగాహన కల్పిస్తారని అన్నారు. ప్రగతిశీల అవార్డు గ్రహీత రైతులు తమ అనుభవాలను తోటి రైతులతో పంచుకుంటారని తెలిపారు. ఇలా విశేష ప్రాధాన్యతతో కూడిన రైతు మహోత్సవ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు జరిపించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టాల్స్, వేదిక, షామియానాలు, సిట్టింగ్ ఏర్పాట్లు, తాగునీటి వసతి, పార్కింగ్ తదితర ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతు మహోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ కమిషనరేట్ నుండి హాజరైన ఏ.డీ.ఏ లు హుస్సేన్ బాబు, వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# ఓలంపిక్స్ మెడల్స్ లక్ష్యంగా ఎదగాలి.

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 19**






: ఓలంపిక్స్ మెడల్స్ లక్ష్యంగా క్రీడాకారులు ఎదగాలనీ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు.
గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో శనివారం నిర్వహించిన క్రీడా వార్షికోత్సవం 2024-2025 బహుమతుల ప్రధానోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, ఇందూర్ జిల్లా అంటేనే క్రీడాకారులకు పెట్టిన పేరని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉండటం మన జిల్లాకు గర్వకారణం అన్నారు.
గిరిరాజా కళాశాల విద్యార్థులు క్రీడాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం తో పాటు ఓలంపిక్స్ లో మెడల్స్ సాధించే విధంగా లక్ష్యం పెట్టుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.యువత మారకద్రవ్యల, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా శారీరకంగా, మానసికంగా దృఢంగ ఉండటానికి క్రీడలు అలవాటు చేసుకోవాలన్నారు. ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా పేరుతో గ్రామస్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సాహించేల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు మౌలిక సౌకర్యల కల్పనతో పాటు కోచ్ లను నియమించాలని




సూచించారు.ఇందూర్ జిల్లాలో స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణం విషయం అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలో స్టేడియం నిర్మాణం జరిగేల కృషి చేస్తానని తెలియజేసారు. గిరిరాజా కళాశాల పూర్వవిద్యార్థిగా, అర్బన్ ఎమ్మెల్యేగా కళాశాల అభివృద్ధికి తగిన నిధులు ప్రభుత్వం నుండి వచ్చేల కృషి చేస్తానని అన్నారు. అభివృద్ధి విషయంలో అవసరమైతే పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పని చేస్తాం అన్నారు. అనంతరం వివిధ క్రీడా రంగాలలో విజేతలుగా నిలిచినా క్రీడాకారులకు మెడల్స్, బహుమతులను ఎమ్మెల్యే క్రీడాకారులకు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పీ రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ రంగా రత్నం, డా. బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో "కాకతీయ" విద్యార్థుల ప్రతిభ.

**ఆల్ ఇండియా ర్యాంకులు సాధించడం పట్ల యాజమాన్యం హర్షం.**

**విద్యార్థులను అభినందించిన కాకతీయ కళాశాల డైరెక్టర్ రామోజీ రావు.**

**వేగుచుక్క న్యూస్, ఏప్రిల్ 19:**

జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో నగరంలోని కాకతీయ కలశాల విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు. జాతీయ స్థాయిలో తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచడం పట్ల కాకతీయ కళాశాల చైర్మన్ విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ రామోజీ రావు శనివారం ఘనంగా సన్మానించారు. మంచి ఫలితాలు రావడానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి, విద్యార్థులను యాజమాన్యం అభినందించారు.

**2025 JEE MAINS ALL INDIA RANKS**

| | |
|---|---|
| R. Meghana | ALL INDIA RANK : 824 |
| M. Sankeerth | ALL INDIA RANK : 1750 |
| Bhanu Prathap | ALL INDIA RANK : 3820 |
| B. Praveen | ALL INDIA RANK : 7456 |
| J. Aravind | ALL INDIA RANK : 11246 |
| G. Vedakshar | ALL INDIA RANK : 12385 |
| V. Nikethan | ALL INDIA RANK : 21519 |
| A. Hasini | ALL INDIA RANK : 30243 |
| P. Amruth Varsh | ALL INDIA RANK : 39052 |
| MD. Muddassir | ALL INDIA RANK : 43733 |
| S. Thanuja | ALL INDIA RANK : 44161 |
| M. Bhavya Sree | ALL INDIA RANK : 48472 |



2025 JEE MAINS లో అత్యుత్తమ ర్యాంకులను సాధించిన కాకతీయ విద్యార్థులు ఆర్ మేఘన 824 ALL INDIA RANK, యం. సంకీర్త్ 1750 ALL INDIA RANK లను అభినందిస్తున్న KAKATIYA IIT/NEET ACADEMY డైరెక్టర్ Ch. Ramoji Rao IITIAN



R. MEGHANA ALL INDIA RANK 824
M. SANKEERTH ALL INDIA RANK 1750
BHANU PRATHAP ALL INDIA RANK 3820
B. PRAVEEN ALL INDIA RANK 7456

# పెళ్లి వేడుకకు వెళ్లివస్తుండగా దాడి

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో వాహనాల తనిఖీ సమయంలో కొందరు సైనికులు తనపై దాడి చేశారని యూనివర్సిటీ ప్రొఫెసర్ ఒకరు ఆరోపించారు. దీనిపై భారత సైన్యాధికారులు విచారణ చేపట్టారు. రాజౌరీ జిల్లాలో గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ ఇగ్నోలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న లియాఖత్ అలీ మరికొందరితో కలిసి ఒక వివాహ
వేడుకకు హజరై కలకోట్‌కు తిరిగి వస్తున్నారు. ఆ సమయంలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఆర్మీ సిబ్బంది తనపై దాడి చేశారని అలీ ఆరోపించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఒక పోస్టు చేశారు. 'నా కుటుంబంలోను ఎంతోమంది సైన్యంలో ఉన్నారు. అందుకు నేను ఎంతో గర్వపడతాను. కానీ, ఈ రోజు జరిగిన ఘటన ఆ గౌరవాన్ని తగ్గించింది. వారు నా గుర్తింపుకార్డును చూపించమన్నారు. అది చూపించేందుకు కారు దిగుతున్న నాపై అనూహ్యంగా దాడి చేశారు. వారి ఆయుధాలతో నా తలపై కొట్టి గాయపరిచారు. దీనికి వాళ్లు నాకు క్షమాపణ కూడా చెప్పలేదు. సైన్యం మన దేశానికి గర్వకారణం. నాకు న్యాయం జరగాలి' అని ప్రొఫెసర్ పేర్కొన్నారు. తన తలకు ఆరుకుట్లు పడినట్లు ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెల్లడించారు. దీనిపై ఆర్మీ అధికారులు స్పందించారు. ఉగ్రవాద కదలికలపై సమాచారం అందడంతో సైనిక సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే ఈ ఘటన చోటు చేసుకుందని వెల్లడించారు. దీనికి సంబంధించి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు- పేర్కొన్నారు. అయితే, తనిఖీ సమయంలో ఆ వ్యక్తి విధుల్లో ఉన్న సిబ్బంది నుంచి ఆయుధాలు లాక్కునేందుకు ప్రయత్నించినట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన సిబ్బందితో గొడవ పడినట్లు వెల్లడించారు. దీనిపై పూర్తి విచారణ జరిపి, సిబ్బంది ఎవరైనా దురుసుగా ప్రవర్తించినట్లు- తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఘటనను పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఖండించారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్మీని కోరారు.



# క్రికెట్ పిచ్చే రూ.3900 కోట్ల

హైదరాబాద్: తాను క్రికెట్ ఆడుకునే స్థలం కబ్జాకు గురికావడంతో ఓ బాలుడు హైడ్రా కమిషనర్‌కు లేఖ రాశాడు. స్పందించిన అధికారులు జూబ్లీహిల్స్ ప్రాంతంలో రూ.3900 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడారు. నార్నె ఎస్టేట్స్ అనే సంస్థ భూమిని ఆక్రమించి అమ్మడానికి ప్రయత్నించగా.. నిర్మాణాలు నిలిపివేశారు. బాలుడి చొరవతో వేల కోట్ల విలువైన భూమిని పరిరక్షించారు.

ఆ బాలుడికి క్రికెట్ అంటే పిచ్చి.. స్కూల్ అయిపోగానే సమీపంలోని గ్రౌండ్‌కు వెళ్లి స్నేహితులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడుకునేవాడు. గత కొన్నేళ్లుగా ఇదే తంతు. అయితే ఉన్నట్లుండి కొన్ని నెలల నుంచి తాను క్రికెట్ ఆడుకునే గ్రౌండ్ సమీపంలో భారీ నిర్మాణ పనుల మ్మొదలయ్యాయి. గ్రౌండ్ చుట్టూ కంచె వేయటం, నిర్మాణం కోసం గ్రౌండ్‌లో పెద్ద పెద్ద గోతులు తవ్వటం ప్రారంభించారు. నిర్మాణ పనులతో క్రికెట్ ఆడుకునేందుకు వీలు లేకుండా పోయింది. దీంతో తాను ఆడుకునే క్రికెట్ గ్రౌండ్‌ను కాపాడుకోవాలనుకున్న బాలుడు హైడ్రాకు లేఖ రాశాడు. ఆ లేఖే రూ. 3900 కోట్ల విలువైన భూమిని కాపాడేలా చేసింది.

వివరాల్లోకి వెళితే.. లంగర్‌హౌజ్‌కు చెందిన ఒక బాలుడు చాలా సంవత్సరాలుగా జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ దగ్గర ఉన్న ఖాళీ స్థలంలో క్రికెట్ ఆడుకునేవాడు. అయితే కొంతకాలంగా ఆ స్థలానికి వెళ్ళడానికి వీలు లేకుండా పోయింది. అక్కడ కంచె వేయడం, నిర్మాణాలు చేయడం మొదలుపెట్టారు. దీంతో ఆ బాలుడు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు లెటర్ రాసి విషయం చెప్పాడు. బాలుడు రాసిన లేఖపై హైడ్రా కమిషనర్ స్పందించారు. క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారు. ఆ భూమి ప్రభుత్వానిదని, ప్రస్తుతం అది కోర్టులో వివాదంలో ఉందని గుర్తించారు. బాలుడు ఇచ్చిన సమాచారంతో అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. ఆ స్థలాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న నిర్మాణాలను ఆపేశారు. నార్నె ఎస్టేట్స్ అనే సంస్థ భూమిని ఆక్రమించి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని తెలుసుకుని వెంటనే కూల్చివేతలు మ్మొదలుపెట్టారు.

ఈ భూమి నిషేధిత జాబితాలో ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. కోర్టులో కేసులు నడుస్తున్నా.. నార్నె ఎస్టేట్స్ దాన్ని అమ్మడానికి ప్రయత్నించిందన్నారు. కోర్టులో కేసు నడుస్తుండగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని.. అమ్మకాలు జరపకూడదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన ప్రాంతంలో ఉన్న ఈ 39 ఎకరాల భూమి ఒక్కో ఎకరం 100 కోట్ల రూపాయల కంటే ఎక్కువ పలుకుతోందని చెప్పారు. అక్కడ ప్లాట్లు వేసి, నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నాలు జరిగాయని అధికారులు తెలిపారు. అందుకే వెంటనే చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇలా ఆ బాలుడు క్రికెట్‌పై ఉన్న ఫ్యాషన్‌తో జూబ్లీహిల్స్ ప్రాంతంలో రూ. 3,900 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడటానికి కారణమయ్యాడు.

# చెరువులో తేలియాడిన చేపలు..



జనగాం: జిల్లాలోని బతుకమ్మ కుంటలో నీటిమట్టం అడుగంటి పోయింది. దీంతో వాకింగ్ కోసమని అటుగా వచ్చిన వాకర్స్ చెరువులో పైనే తేలియాడుతున్న చేపలను చూశారు. దీంతో ఒక్కసారిగా చెరువులోకి దిగి వాటిని పట్టుకొని వెళ్లిపోయారు. గతంలో వలలతో పట్టే చేపలు నీళ్లు లేకపోవడంతో.. వారికి సులువుగా దొరికాయి. భూగర్భ జలాలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

చేపంటే మహా రుచి.. ఆరోగ్యానికి ఎంతో మంచిది.. అందుకే చాలామంది మేక మాంసం, కోడి కంటే చేపలకే ఓటేస్తారు. పైగా మిగతా నాన్‌వెజ్‌తో పోలిస్తే ఇవి కాస్తంత అందుబాటు ధరల్లో దొరుకుతాయి. కానీ హైదరాబాద్ లాంటి సిటీల్లో బతికున్న చేపలు కనపడటం మహా కష్టం. ఒకవేళ కళ్లెదుట కనిపిస్తే ఇక ఆగగలమా చెప్పండి..? సరిగ్గా అలాంటి సీనే జనగాం జిల్లాలో జరిగింది.

జనగాం జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో ఉదయం పూట వాకింగ్ చేస్తున్న వారికి ఒక అద్భుతం కనపడింది. కుంటలో నీళ్లు బాగా తగ్గిపోవడంతో చేపలన్నీ నీటిపై తేలియాడుతూ కనిపించాయి. చెరువు నిండా చేపలు అలా పైపైనే కనపడితే ఇక జనాలు ఊరుకుంటారా..? ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కుంటలోకి దిగి చేపలు పట్టే పనిలో మునిగిపోయా రు. ఎవరికి ఎన్ని దొరికితే అన్ని పట్టుకుని ఇంటికి తీసుకెళ్లారు.

గత కొన్నేళ్లుగా ఈ బతుకమ్మ కుంటలో వలలు వేసి చేపలు పట్టేవారు. కానీ ఈసారి నీళ్లు బాగా తగ్గిపోవడంతో చేపలు పైన తేలుతున్నాయి. అటుగా నడిచి వెళ్లేవాళ్లు, స్థానికులు ఎంచక్కా చెరువులోకి దిగి చేపలు పట్టుకుంటున్నారు. ఇంతకుముందెన్నడూ ఈ బతుకమ్మ కుంట ఇలా నీళ్లు తగ్గిపోవడం చూడలేదు. ఇది చూస్తుంటే జనగాం జిల్లాలో భూగర్భ జలాలు ఎంతలా తగ్గిపోతున్నాయో అర్థమవుతోంది. నిజానికి చేపలు మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడతాయి. వాటిలో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి చాలా మంచివి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండెకు మేలు చేస్తాయి. మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. అందుకే డాక్టర్లు కూడా వారంలో కనీసం రెండుసార్లైనా చేపలు తినమని సలహా ఇస్తుంటారు. కానీ నీళ్లే లేకపోతే చేపలు ఎలా బతుకు తాయి..? చెరువులు, కుంటలు ఎండిపోతే మత్స్యకారుల పరిస్థితి ఏంటి..? జనగాం జిల్లాలోని బతుకమ్మ కుంట పరిస్థితి అలనే ఉంది. ఒకప్పుడు కళకళలాడిన ఈ కుంట ఇప్పుడు నీళ్లు లేక వెలవెలబోతోంది. ఇది కేవలం ఒక కుంట సమస్య కాదు.. ఇది మన భూగర్భ జలాల పరిస్థితికి ఒక హెచ్చరిక. ప్రభుత్వం చెరువులు, కుంటలను కాపాడడానికి చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. ఉన్న నీటిని కాపాడుకోవాలి.. కొత్త నీటి వనరులను సృష్టించాలి. అప్పుడే మన చేపలు బతుకుతాయి.. మన రైతులు బతుకుతారు, మనందరం బాగుంటాం.

# డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చాలా ఈజీ..

హైదరాబాద్: డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగిసిన వారు ఇకపై ఆన్‌లైన్‌లోనే రెన్యూవల్ చేసుకోవచ్చు. రవాణా శాఖ వెబ్‌సైట్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని, ఫీజు చెల్లించ్‌వచ్చు. వైద్య ధ్రువీకరణ పత్రం పొంది, ఆధార్, ఒరిజినల్ లైసెన్స్‌తో ఆర్టీఏ కార్యాలయానికి వెళితే సరిపోతుంది. ఈ విధానంతో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఇంట్లోనే సులభంగా లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవచ్చు.

వాహనాలు నడపాలంటే కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాల్సిందే. అయితే కొత్తగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నప్పుడు వయసు ఆధారంగా కొన్నేళ్ల గడువుతో రవాణాశాఖ అధికారులు లెసెన్సులు జారీ చేస్తారు. ఈ గడువు ముగిసేలోగా డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుంది. గడువు ముగిసిన 30 రోజుల్లో (గ్రేస్ పీరియడ్) రెన్యువల్ చేసుకోకుంటే ఫైన్ చెల్లించాల్సిందే. గడువు ముగిసి చాలా రోజులైతే ఫైన్‌తో పాటు మళ్లీ కొత్త డ్రైవింగ్ లైసెన్సు కోసం అప్లయ్ చేసుకోవాలి. ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లి కొత్త లైసెన్స్ మాదిరిగా మళ్లీ డ్రైవింగ్ టెస్ట్ ఎదుర్కోవాల్సి ఉంటుంది.

ఇక ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లి రెన్యూవల్ చేసుకోవటం ఇబ్బందికరమైన పని. రెన్యూవల్ కోసం అవసరమైన అన్ని పత్రాలను సేకరించటం, సరైన ఫార్మాట్‌లో సమర్పించడం, కార్యాలయంలో వేచి ఉండటం వంటి వాటికి సమయం కేటాయించాల్సి వస్తుంది. కొందరు మధ్యవర్తులను ఆశ్రయించడం వల్ల అదనపు ఖర్చు భరించాల్సి వస్తుంది. మోసపోయే ప్రమాదం కూడా ఉంటుంది. ఇవేవి లేకుండా ఇంట్లోనే డ్రైవింగ్ లెసైన్స్ రెన్యూవల్ చేసుకోవచ్చుననే విషయం తెలుసా..? స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్‌లో రెన్యూవల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఈ స్టెప్స్ ఫాలో అవ్వండి**

లైసెన్స్ రెన్యూవల్ చేయించుకునేవారు మొదట రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి.
డ్రైవింగ్ లైసెన్స్ సంబంధిత సేవల విభాగంలో 'డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్' ఎంపికపై క్లిక్ చేయండి.
పేజీ లోడ్ అయిన తర్వాత, 'స్లాట్ బుకింగ్ కంటిన్యూ' పై క్లిక్ చేయండి.





# చైతూ పక్కన మీనాక్షి..

మైథలాజికల్ థ్రిల్లర్‌గా నిర్మిస్తోన్న ఈ మూవీలో చైతూ స్టైల్, లుక్, క్యారెక్టర్ అన్నీ ఔట్ ఆఫ్ ది బాక్స్ గా ఉండనున్నాయంటూ ప్రచారం జరుగుతోంది. కొన్ని నెలల క్రితమే ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభించారు. . నాగచైతన్య 24వ సినిమాగా తెరకెక్కుతోన్న ఈ మూవీకి ఓ డిఫరెంట్ టైటిల్ ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఇంతకీ పేరేంటో తెలుసా.. 'వృషకర్మ'. ఇతర చిత్రాలతో పోలిస్తే ఇందులో చైతూ పాత్రకు చాలా డెప్త్ ఉంటుందట.

'విరూపాక్ష' సినిమాతో సూపర్ హిట్ కొట్టిన కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో నాగచైతన్య హీరోగా ఓ థ్రిల్లర్ మూవీ రూపొందుతున్న సంగతి తెలిసిందే. కొన్ని నెలల క్రితమే ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభించారు. వెండితెరపై ప్రేక్షకులకు సరికొత్త ప్రపంచాన్ని చూపించేందుకు రెడీ అవ్వండి అంటూ సినిమా ఎలా ఉంటుందో ముందుగానే హింట్ ఇచ్చేశారు మేకర్స్. ఈమధ్య కాలంలో రెగ్యులర్ కమర్షియల్ కథలను పక్కన పెట్టి డిఫరెంట్ కంటెంట్ ను సెలెక్ట్ చేసుకుంటున్న నాగచైతన్య 'తండేల్'తో తన కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్ కొట్టడంతో పాటు రూ.100 కోట్ల క్లబ్‌లోనూ చేరాడు. ఇక'విరూపాక్ష'తో తనేంటో నిరూపించుకున్న కార్తీక్ దండుతో సినిమా చేస్తున్నాడనగానే అందరి ఫోకస్ ఒక్కసారిగా ఈ ప్రాజెక్ట్‌పై పడింది. నాగచైతన్య 24వ సినిమాగా తెరకెక్కుతోన్న ఈ మూవీకి ఓ డిఫరెంట్ టైటిల్ ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఇంతకీ పేరేంటో తెలుసా.. 'వృషకర్మ'

మైథలాజికల్ థ్రిల్లర్‌గా నిర్మిస్తోన్న ఈ మూవీలో చైతూ స్టైల్, లుక్, క్యారెక్టర్ అన్నీ ఔట్ ఆఫ్ ది బాక్స్ గా ఉండనున్నాయంటూ ప్రచారం జరుగుతోంది. విరూపాక్ష లాంటి మిస్టరీ థ్రిల్లర్‌తో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన కార్తీక్ దండు డైరెక్టర్ కావడం, సీనియర్ నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాతగా వ్యవహరిస్తుండటంతో ఈ ప్రాజెక్టులపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ మూవీకి సుకుమార్ రైటింగ్స్ ప్రెజెంటేషన్ ఇవ్వడం, ప్రీ–ప్రొడక్షన్ దశలో నుంచే హై వాల్యూస్ చూపించడం చూస్తే, కంటెంట్ పరంగా చాలా కొత్తగా ఉండనున్నట్లు అర్థమవుతుంది.

'తండేల్' సినిమాలో మత్స్యకారుడిగా కండలు తిరిగిన రఫ్ లుక్‌లో కనిపించిన చైతూ ఈ సినిమా కోసం పూర్తిగా మేకోవర్ అవుతున్నాడు. ఇతర చిత్రాలతో పోలిస్తే ఇందులో చైతూ పాత్రకు చాలా డెప్త్ ఉంటుందట. కథలో కొన్ని రహస్యాలు, అనూహ్య మలుపులతో ఈ సినిమా పీక్ థ్రిల్లర్‌గా తయారవుతోందట. కార్తీక్ దండు టేకింగ్ ఎలా ఉంటుందో ప్రేక్షకులు 'విరూపాక్ష'లో చూశారు. ఆ సినిమాలో చివర్లో వచ్చే ట్విస్ట్ అయితే మైండ్ బ్లోయింది. చైతూ మూవీలో అంతకుమించి ట్విస్టులు ఉంటాయట. ఈ మూవీ షూటింగ్ ఎక్కువ భాగం అడవుల్లోనే జరగనున్నట్లు తెలుస్తోంది.

ఈ సినిమాలో నాగచైతన్యకి జోడిగా మీనాక్షి చౌదరి నటిస్తున్నట్లు సమాచారం. ముందుగా పూజా హెగ్డేని తీసుకోవాలనుకున్నప్పటికీ.. ఆమె కెరీర్ ప్రస్తుతం డౌన్‌లో ఉండటం, ఆల్రెడీ చైతూతో ఓ సినిమాలో నటించడంతో ఫ్రెష్ లుక్ కోసం చూశారట. చివరికి ట్రెండీ హీరోయిన్‌గా ఉన్న మీనాక్షి చౌదరిని కన్ఫామ్ చేసినట్లు వార్తలొస్తున్నాయి. లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం. వంటి బ్లాక్‌బస్టర్లతో మీనాక్షి రేంజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఆ క్రేజ్‌తోనే చైతు పక్కన ఛాన్స్ కొట్టేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

## ఓ హీరోని ఊహించుకుని కథ

# వేరే హీరోతో సినిమా



ఓ హీరోని ఊహించుకుని కథ రాసుకోవడం... కొన్ని అనివార్య కారణాలతో వేరే హీరోతో సినిమా తీయడం ఇండస్ట్రీలో తరుచూ జరిగే తంతే. అయితే అలా వచ్చిన సినిమాలు కొన్ని ఘనవిజయం సాధిస్తే.. మరికొన్ని ప్లాఫ్ అవుతుంటాయి. సినీ ఇండస్ట్రీలో శేఖర్ కమ్ముల గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. రాజా, శేఖర్ కమ్ముల కాంబినేషన్లో వచ్చిన 'ఆనంద్' మూవీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. మంచి కాఫీలాంటి సినిమా అంటూ విమర్శకుల చేతకూడా ప్రశంసలు అందుకుంది. అయితే శేఖర్ కమ్ములు ముందుగా ఈ కథను మరో హీరోని ఊహించుకుని రాసుకున్నారట. ఆయనెవరో కాదు పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్. అవును ఈ విషయాన్ని గతంలో ఆయన ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

1972, ఫిబ్రవరి 4న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో జన్మించిన శేఖర్ కమ్ముల.. పాఠశాల విద్య, ఇంటర్, బీటెక్ అన్నీ హైదరాబాద్‌లోనే పూర్తిచేసి ఉన్నత చదువుల కోసమని అమెరికా వెళ్లారు. అక్కడ కంప్యూటర్ సైన్స్‌లో పీజీ చేసి అనంతరం వాషింగ్టన్‌లోని హొవార్డ్ యూనివర్శిటీలో మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో చేరాడు. చదువు పూర్తయ్యాక అక్కడే కొంతకాలం ఉద్యోగం చేసిన ఆయన సినిమాలపై ఆసక్తిగా ఉద్యోగానికి రాజీనామా చేసి ఫిల్మ్ మేకింగ్ కోర్టులో చేరారు. ట్రైనింగ్‌లో ఉండగానే తాను రాసుకున్న స్క్రిప్టుతో 'డాలర్ డ్రీమ్స్' అనే పేరుతో తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ఓ చిత్రాన్ని తీశారు. అది కమర్షియల్‌గా సక్సెస్ కాకపోయినా 'బెస్ట్ డెబ్యూ డైరెక్టర్'గా ఆయనకు జాతీయ అవార్డు తెచ్చిపెట్టింది.

అయితే ఎలాగైనా కమర్షియల్ హిట్ కొట్టాలన్న కసితో ఆయన 'ఆనంద్' స్టోరీని రాసుకున్నారు. ఆ కథను పవన్ కళ్యాణ్‌ని దృష్టిలో పెట్టుకుని రాసుకున్నానని.. కానీ ఆయన్ని ఎప్పుడూ కలవలేదని శేఖర్ కమ్ముల గతంలో చెప్పారు. అయితే పవన్‌ని ఎందుకు మీట్ కాలేదన్న విషయాన్ని మాత్రం చెప్పలేదు. చివరికి ఆ కథ అప్పటికి మూడు సినిమాల అనుభవం మాత్రమే ఉన్న రాజా చేతికి వెళ్లింది. ఇక హీరోయిన్‌గా అసిన్, సదాలను అనుకున్నా చివరికి కొత్త హీరోయిన్ కమలినీ ముఖర్జీకి ఛాన్స్ దక్కింది. ఇక 'ఆనంద్' మూవీ చేసిన మ్యాజిక్.. క్రియేట్ చేసిన రికార్డుల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. అటు రాజాకి, ఇటు కమలినీకి మంచి పేరు తీసుకొచ్చింది.

'అనంద్' మూవీ రిలీజ్ విషయంలో కొంత రభస జరిగింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'శంకర్‌దాదా ఎంబీబీఎస్' విడుదల తేదీనే 'ఆనంద్' టీమ్ కూడా ప్రకటించడం అప్పట్లో ఇండస్ట్రీలో హాట్‌టాపిక్‌గా మారింది. చిరంజీవితో పెట్టుకుని శేఖర్ కమ్ముల రిస్క్ చేస్తున్నాడని చాలామంది మాట్లాడుకున్నారు. చివరికి రెండు సినిమాలు 2004, అక్టోబర్ 15న రిలీజై మంచి విజయాలను దక్కించుకున్నాయి. అయితే పవన్‌తో 'ఆనంద్' మూవీ మిస్ అయిన శేఖర్ కమ్ముల ఆయనతో 'లీడర్ 2' తీసేందుకు ట్రై చేస్తున్నాడని కొంతకాలం ప్రచారం జరిగినా ఆ దిశగా ప్రయత్నాలు ముందుకెళ్లలేదు.



# దేవా కట్టా భారీ ప్లానింగ్

1

విప్లవాత్మక దర్శకుడు దేవా కట్టా భావాజాలం ఎంత గొప్పగా ఉంటుందో అందరికీ తెలిసిందే. దేవా కట్టా అభిరుచి, మార్క్, మేకింగ్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్ మీద చెరగని ముద్ర వేశాయి. ప్రస్థానం మూవీ అందరికీ ఆల్ టైం ఫేవరేట్‌గా ఉంటుంది. చివరగా తేజ్ హీరోగా రిపబ్లిక్ అనే మూవీని దేవా కట్టా తెరకెక్కించి విమర్శకుల ప్రశంసలను అందుకున్నాడు. ఇక ఇప్పుడు మయసభ అంటూ రాబోతోన్నాడు. దేవా కట్టా తీసిన ప్రస్థానం, రిపబ్లిక్ చిత్రాలకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. ప్రస్థానం సినిమాతో శర్వానంద్, సాయి కుమార్ పాత్రలకు మంచి పేరు వచ్చింది. రిపబ్లిక్ చిత్రం కమర్షియల్‌గా ఆడకపోయినా.. ఓ కనువిప్పు కలిగించే చిత్రంగా నిలిచింది. అలా సమాజాన్ని ప్రశ్నించే చిత్రాలు తీయడంలో దేవా కట్టా శైలి ప్రత్యేకంగా ఉంటుంది. ఆయన ఇప్పుడు మయసభ అంటూ వెబ్ సిరీస్‌ను తీసే పనిలో పడ్డాడు. ఇంత వరకు తన ప్రాజెక్టుల్ని ప్రకటించకపోవడంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఆయన్ను అడిగినట్టుగా ఉన్నారు. ఇక దేవా కట్టా తన ప్రాజెక్టుల గురించి ఓ ట్వీట్ వేశాడు. ప్రస్తుతం మయసభ మొదటి సీజన్ పనుల్లో ఉన్నానని చెప్పుకొచ్చాడు. ఇప్పటికే 400 నిమిషాల ఫుటేజ్ సిద్ధమైందని అంటున్నాడు. అంటే దగ్గరదగ్గరగా మొదటి సీజన్ ఏడు గంటల నిడివి ఉంటుందని అర్థం అవుతోంది. వెబ్ సిరీస్ కాబట్టి దీనికి ఓ లిమిట్ గానీ, నిడివి ఇంత ఉండాలనే సమస్య గానీ ఉండదు. ఎంగేజింగ్‌గా ఉంటే పది గంటలు లేవకుండా అయినా కూర్చుని చూస్తారు ఆడియెన్స్. ఈ వెబ్ సిరీస్ మాత్రమే కాకుండా ఇంకో సినిమాకు స్క్రిప్ట్ కూడా రెడీ చేస్తున్నాడట. తనకు ఇష్టమైన యాక్టర్, స్టార్‌తో ఆ సినిమా ఉంటుందని హింట్ ఇచ్చాడు. కానీ ఆ స్టార్ హీరో, యాక్టర్ ఎవరు అన్నది మాత్రం రివీల్ చేయలేదు. చూస్తుంటే మళ్లీ సాయి ధరమ్ తేజ్‌తోనే సినిమా చేస్తాడా? లేదంటే శర్వానంద్ సినిమా తీస్తాడా? అన్నది చూడాలి. దేవా కట్టా బ్రాండ్ ఇమేజ్ అయితే ఇప్పటికీ జనాల్లో ఏ మాత్రం తగ్గలేదన్న సంగతి తెలిసిందే. ఇక ఈ మయసభ సీజన్ వన్ ఎప్పుడు వస్తుందో చూడాలి. ఈ వెబ్ సిరీస్‌లో సాయి కుమార్ ముఖ్య పాత్రను పోషిస్తున్నాడు. సాయి కుమార్ తన సినీ జర్నీ గురించి మాట్లాడుకుంటూ ప్రతీ సారి ఈ మయసభ గురించి చెబుతూనే ఉన్నాడు. ఈ వెబ్ సిరీస్‌లో తన పాత్ర అద్భుతంగా ఉంటుందని చెప్పుకొస్తున్నాడు. అసలే ఈ మధ్య సాయి కుమార్ నటిస్తే చాలు సినిమా బ్లాక్ బస్టర్ అన్నట్టుగా మారిపోయింది. లక్కీ భాస్కర్, సరిపోదా శనివారం, కమిటీ కుర్రోళ్లు ఇలా చాలా చిత్రాలు కమర్షియల్‌గా హిట్ల మీద హిట్లు అవుతున్నాయి. ప్రస్థానం రేంజ్‌లో ఈ మయసభ వెబ్ సిరీస్ సాయి కుమార్‌కు పేరు తెచ్చి పెడుతుందా? లేదా? అన్నది త్వరలోనే తెలుస్తుంది. ఈ ఏడాదిలోనే ఈ వెబ్ సిరీస్ ఆడియెన్స్ ముందుకు రానుందని సమాచారం.

## ఫేవరేట్ కారుని కొన్న

# ఏఆర్ రెహమాన్..




స్వర మాంత్రికుడు ఏఆర్ రెహమాన్ ప్రస్తుతం కొత్త కారుని కొన్నాడు. మహేంద్ర కంపెనీకి చెందిన కొత్త ఎలక్ట్రికల్ వెహికల్ తనకు ఎంతో ఇష్టమని చెప్పుకొచ్చాడు. అందుకే ఈ కొత్త మోడల్ కారుని కొన్నానని అంటున్నాడు. ఈ కొత్త మోడల్ %ఘ్ఖ్రిఅఅఅతీఖ ఇవజ 9వ% కారు అంటే రెహమాన్‌కి ఎంత ఇష్టమో ఫోటోలను చూస్తేనే అర్థం అవుతోంది. ఇక ఈ కొత్త కారుకి ఏఆర్ఆర్ అనే నంబర్ ప్లేటుని అమర్చుకున్నాడు. కానీ ఇది నిబంధనలకు విరుద్ధం అన్న సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త మోడల్ ధర మాత్రం గరిష్టం ముప్పై నుంచి నలభై లక్షల వరకు చూపిస్తోంది. రెహమాన్ తల్చుకుంటే కోట్లు పెట్టి కార్లు కొనగలడు. కానీ తనకు నచ్చిన ఈ ఫేవరేట్ కారుని మాత్రమే రెహమాన్ సొంతం చేసుకున్నాడు. ఇక రెహమాన్ ప్రస్తుతం థగ్ లైఫ్ ఫస్ట్ సింగిల్ లాంచ్ ఈవెంట్లో బిజీగా ఉన్నాడు. మణిరత్నం, కమల్ హాసన్ క్రేజీ కాంబోలో చాలా ఏళ్ల తరువాత థగ్ లైఫ్ అనే ఓ చిత్రం రాబోతోంది. థగ్ లైఫ్ ఫస్ట్ సింగిల్ లాంచ్ ఈవెంట్ చెన్నైలో గ్రాండ్‌గా జరిగింది. ఈ వేడుకలో రెహమాన్, మణిరత్నం, కమల్ హాసన్ ఇలా టీం అంతా సందడి చేసింది. ఇక ఇదే క్రమంలో రెహమాన్ తన కొత్తు కారు గురించి సోషల్ మీడియాలో పోస్ట్ వేశాడు. ప్రస్తుతం రెహమాన్ కొత్త కారు, దాని నంబర్ ప్లేటు మాత్రం ఎక్కువగా వైరల్ అవుతోంది. నంబర్ ప్లేట్ మీద నంబర్ కాకుండా ఇలా ఏఆర్ఆర్ అని ఉంది. ఇదే ప్లేట్‌తో బయటకు వస్తే రెహమాన్‌కు ఫైన్ పడుతుందేమో మరి.

ప్రస్తుతం రామ్ చరణ్ పెద్ది సినిమా కోసం రెహమాన్ పని చేస్తున్నాడు. పెద్ది ఫస్ట్ షాట్ కోసం రెహమాన్ కొట్టిన బీజీఎం అందరినీ మెప్పించింది. చాలా రోజుల తరువాత మళ్లీ రెహమాన్ బీజీఎం సత్తా ఏంటో అందరికీ తెలిసి వచ్చింది. ఆల్రెడీ షూటింగ్ స్టార్ట్ కాక ముందే రెహమాన్ నుంచి మూడు పాటల్ని బుచ్చిబాబు రాబట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ పెద్ది ఆల్బమ్‌తో మరోసారి రెహమాన్ దేశ వ్యాప్తంగా ట్రెండ్ క్రియేట్ చేయబోతోన్నాడని సమాచారం. ఇంత వరకు రెహమాన్ సంగీతం మీద, బీజీఎం మీద చాలా మందికి అనుమానాలు ఉండేవి. కానీ పెద్ది ఫస్ట్ షాట్‌తో ఒక్కసారిగా అనుమానాలన్నీ పటా పంచలయ్యాయ్. ఈ పెద్ది చిత్రం వచ్చే ఏడాది మార్చి 27న విడుదల కానుంది.

## హరి హర వీరమల్లు

# ఫ్యాన్స్ ఆవేదన



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న హిస్టారికల్ అడ్వెంచర్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో సెట్స్ మీదకు వెళ్లిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని ప్రస్తుతం ఏఎం జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ లో ఏఎం రత్నం భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే అనేక విడుదల తేదీలను మార్చుకున్న ఈ చిత్రం.. మరోసారి వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయని సోషల్ మీడియాలో రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి.

పవన్ కళ్యాణ్ అభిమానులు ఆసక్తిగా వేచి చూస్తున్న సినిమా 'హరి హర వీరమల్లు'. సోషల్ మీడియాలో గత కొన్ని రోజులుగా ఈ మూవీ గురించే చర్చలు జరుగుతున్నాయి. ఎప్పుడు రిలీజ్ అవుతుంది? షూటింగ్ ఎప్పుడు కంప్లీట్ అవుతుంది? పవన్ తిరిగి ఎప్పుడు సెట్స్ లో అడుగు పెడతారు? ప్రీ ప్రొడక్షన్ ఎక్కడి వరకూ వచ్చింది? అసలు చెప్పిన సమయానికి విడుదల అవుతుందా లేదా?.. ఇలా అనేక విషయాల మీద డిస్కషన్స్ జరుగుతున్నాయి.

క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ హీరోగా 27' అనే వర్కింగ్ టైటిల్ తో 2020 జనవరిలో ఈ చిత్రాన్ని ప్రకటించారు. కొంత కాలానికి 'హరి హర వీరమల్లు' అనే టైటిల్ ను ఫిక్స్ చేశారు. అయితే అనౌన్స్ మెంట్ వచ్చి ఐదేళ్లు దాటినా ఇంతవరకూ సినిమా విడుదల కాలేదు. కారణాలు ఏవైనా ఏళ్ల తరబడి నిర్మాణం జరుపుకుంటూనే ఉంది. ఈ గ్యాప్ లో డైరెక్టర్ క్రిష్ 'కొండపొలం' అనే మరో సినిమా పూర్తి చేసి రిలీజ్ చేశారు. వీరమల్లు నుంచి బయటకు వచ్చి 'ఘాటీ' అనే ఇంకో మూవీని విడుదలకు సిద్ధం చేశారు.

'హరి హర వీరమల్లు' సినిమా దర్శకత్వ బాధ్యతలను చేపట్టిన ఎఎం జ్యోతి కృష్ణ.. వీలైనంత త్వరగా ఈ చిత్రాన్ని పూర్తి చేయడానికి ప్రయత్నాలు చేసారు. అయితే పవన్ కల్యాణ్ రాజకీయ ప్రయాణం కారణంగా చిత్రీకరణ ఆలస్యమైంది. ఈ క్రమంలో ఎన్నో రిలీజ్ డేట్లు మారాయి. మార్చి 28న గ్రాండ్ గా థియేటర్లలోకి తీసుకొస్తామని చెప్పి, వాయిదా వేసుకున్నారు. చివరగా మే 9న వరల్డ్ వైడ్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని ప్రకటించారు. కానీ ఈసారి కూడా పోస్ట్ పోన్ అయ్యే అవకాశాలు ఉన్నాయని రూమర్స్ వస్తున్నాయి.

'హరి హర వీరమల్లు' పార్ట్–1 సినిమా మే 9న రిలీజ్ చేయటం కుదిరేపని పని కాదనే మాట సినీ వర్గాల్లో వినిపిస్తోంది. పవన్ కళ్యాణ్ పాత్రకు సంబంధించిన షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండటం.. ఎప్పుడు కాల్షీట్స్ ఇస్తారో క్లారిటీ లేకపోవడం వల్లనే ఈ పుకార్లు ప్రచారంలోకి వచ్చాయి. అయితే తాజాగా వినిపిస్తున్న టాక్ ప్రకారం, మరో ఐదు పది రోజుల్లో పవన్ షూట్ లో పాల్గొనడానికి రెడీ అవుతున్నారట. వీలైనంత త్వరగా చిత్రీకరణ పూర్తి చెయ్యాలని భావిస్తున్నారట. ఈ నేపథ్యంలో మే మూడో వారంలో లేదా నెలాఖరున ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.

ఎలా చూసుకున్నా 'హరి హర వీరమల్లు' సినిమా మే 9న విడుదల కావడం కష్టమే అని తెలుస్తోంది. దీంతో పవన్ కల్యాణ్ అభిమానులు నిరాశ చెందుతున్నారు. వీరమల్లు కంటే ముందు పోలవరం ప్రాజెక్ట్ కంప్లీట్ అవుతుందేమో అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇలా వాయిదాలు వేసుకుంటూ పోతే, అసలు ఇలాంటి సినిమా ఒకటి ఉందనే సంగతి జనాలు మర్చిపోయే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ మేకర్స్ మాత్రం పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతోందని, వచ్చే నెల 9న ఎట్టిపరిస్థితుల్లోనూ రిలీజ్ చేస్తామని ఇటీవలే ప్రకటించారు.

# బర్త్‌డేకి డబుల్ ట్రీట్



సినిమా హీరోల పుట్టినరోజులంటే వాళ్ల ఫ్యాన్స్‌కి పండగే. ఆ రోజు తమ అభిమాన హీరోకి ఫ్లెక్సీలు కట్టి శుభాకాంక్షలు చెప్పడం, కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ విషెస్ చెప్పడం చూస్తూనే ఉంటాం. తమ హీరో పుట్టినరోజు సందర్భంగా ఆయన నటించే సినిమాలకు సంబంధించి ఏవైనా అప్‌డేట్లు వస్తాయేమోనని ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. ఇక గాడ్ ఆఫ్ మాసెస్‌గా స్థిరపడి పోయిన నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వస్తుం దంటే ఆయన ఫ్యాన్స్‌కి పండగే. ఇటీవల వరుస హిట్లతో దూకుడుమీదున్న ఆయన 'అఖండ 2' లో నటిస్తూ బిజీగా ఉన్నారు. వచ్చే దసరాకు ఈ మూవీని రిలీజ్ చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించడంతో షూటిం గ్ శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమా తర్వాత బాలయ్య నటించే సినిమాలపైనా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలోనే ఆయన పుట్టినరోజైన జూన్ 10న 'అఖండ 2' అప్‌డేట్‌తో పాటు కొత్త ప్రాజెక్టులపై అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశాలున్నాయని తెలుస్తోంది. టాలీవుడ్‌లో బాలయ్య, బోయపాటి కాంబో గురించి ఎంత చెప్పినా తక్కువే. సింహా, లెజెండ్, అఖండ... చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టిన వీరిద్దరు ఇప్పుడు 'అఖండ 2'తో రానున్నారు. 'అఖండ' బ్లాక్‌బస్టర్ కావడంతో దానికి సీక్వెల్‌గా వచ్చే 'అఖండ 2'పై భారీ అంచనాలున్నాయి. బాలయ్య కెరీర్లోనే తొలి పాన్ ఇండియా మూవీగా తెరకెక్కనున్న 'అఖండ 2' టీజర్‌ని బాలయ్య పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసేందుకు బోయపాటి ప్లాన్ చేస్తున్నాడట. టీజర్ కోసం ప్రత్యేకంగా కొన్ని విజువల్స్ షూటింగ్ చేయగా.. గ్రాఫిక్ వర్క్ కూడా జోరుగా సాగుతోందట.